# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 05-06-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **విశాఖపట్నంలో జాతీయ సముద్ర ఆహార ఎగుమతుల కార్యశాలను ప్రారంభించిన కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రి.**
2. **'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ .**
3. **విత్తన బంతుల ద్వారా విస్తృతంగా మొక్కల పెంపకానికి చర్యలు చేపడుతున్నామన్న ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్.**
4. **ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు.**

==========================

విశాఖపట్నంలో రెండు రోజుల జాతీయ సముద్ర ఆహార ఎగుమతుల కార్యశాల ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రాజీవ్ రంజన్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, కింజరాపు రామ్మోహన్ నాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. కేంద్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో రొయ్యల సాగు, ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధి, పరిశోధనలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరుగుతున్నాయి. అలాగే మార్కెట్ విస్తరణ, ఉత్పత్తి వ్యయాల తగ్గింపు, విద్యుత్ ఖర్చులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై వివిధ రాష్ట్రాల ప్రతినిధుల నుంచి సూచనలు స్వీకరిస్తున్నారు.

అనంతరం సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల విస్తరణ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి, అంతర్జాతీయ ప్రమాణాలు, అంకుర సంస్థలు, ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం తదితర అంశాలపై చర్చలు జరుగుతాయి.

-------------------------

విశాఖపట్నంలో రెండు రోజుల జాతీయ సముద్ర ఆహార ఎగుమతుల కార్యశాల ఈ రోజు ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రాజీవ్ రంజన్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, కింజరాపు రామ్మోహన్ నాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. కేంద్ర మత్స్యశాఖ

ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో రొయ్యల సాగు, ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధి, పరిశోధనలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరుగుతున్నాయి. అలాగే మార్కెట్ విస్తరణ, ఉత్పత్తి వ్యయాల తగ్గింపు, విద్యుత్ ఖర్చులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై వివిధ రాష్ట్రాల ప్రతినిధుల నుంచి సూచనలు స్వీకరిస్తున్నారు. అనంతరం సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల విస్తరణ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి, అంతర్జాతీయ ప్రమాణాలు, అంకుర సంస్థలు, ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం తదితర అంశాలపై చర్చలు జరుగుతాయి.

-------------------------

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశ్వవిద్యాలయానికి అవసరమైన విద్యుత్‌ను వందశాతం క్యాంపస్‌లోనే ఉత్పత్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణ, బయోగ్యాస్ ఉత్పత్తి, మురుగునీటి శుద్ధి, నీటి పునర్వినియోగం వంటి చర్యలను అమలు చేసి నెట్‌జీరో క్యాంపస్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మొక్కలు నాటిన అనంతరం జాతీయ సముద్ర ఆహార ఎగుమతుల కార్యశాలలో పాల్గొనేందుకు సైకిల్‌పై వెళ్లారు.

-------------------------

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తిరుమలలో నిర్వహించిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. తిరుమలలో తల్లి పేరిట మొక్క నాటడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలియజేస్తూ,

వాయిస్ 27 సెకన్లు

-------------------------

విత్తన బంతుల ద్వారా మొక్కలను సులభంగా నాటవచ్చని ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా మూలపాడులోని బటర్‌ఫ్లై పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, విద్యార్థులతో కలిసి విత్తన బంతులను తయారు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర కోట్ల విత్తన బంతులు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అడవులు, కొండ ప్రాంతాలు, నదీ తీరాల్లో వీటిని చల్లుతామని ఉ పముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 30 సెకన్లు

-------------------------

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైట్ టు సైట్ సొసైటీ పాలక మండలి సమావేశంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిన్న పాల్గొన్నారు. పారా మెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సుల నిర్వహణ, రిజిస్ట్రేషన్ల అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారా మెడికల్, ఆప్తాల్మిక్ సిబ్బంది ఖాళీలను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే

జాతీయ అంధత్వ నియంత్రణ, దృష్టిలోపాల నివారణ కార్యక్రమాల అమలు పురోగతిని మంత్రి సమీక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన నేత్ర వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

---------------------------

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు, మొక్కల నాటడం, సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. కృష్ణా జిల్లా మంగినపూడి బీచ్‌లో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్--స్వచ్ఛ మంగినపూడి కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలో నిర్వహించిన పర్యావరణ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. విజయవాడలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పాల్గొని సైకిళ్లు, విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి, తిరుపతి జిల్లాలలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

---------------------------

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం నగరంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో కేంద్రమంత్రి ఈ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన గాలి నాణ్యత పర్యవేక్షణ డిజిటల్ బోర్డును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సహకరించాలని తెలియజేస్తూ,

వాయిస్ 29 సెకన్లు

---------------------------

రానున్న గోదావరి పుష్కరాలను మహా కుంభమేళా తరహాలో వైభవంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లపై అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి నిన్న మాట్లాడుతూ, గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధి, ఆలయాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వసతి, రవాణా వంటి సౌకర్యాలను ముందస్తుగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రెండు తెలుగు రాష్ట్రాల సమన్వయంతో గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

---------------------------

ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ –ఎస్ఐఆర్ ప్రక్రియపై కృష్ణాజిల్లా మచిలీపట్నంలో అవగాహన, శిక్షణా కార్యక్రమం నిన్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల జాబితాల సవరణ ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా

వ్యవహరించడం అవసరమని అన్నారు.

---------------------------

ఆకాశవాణి 90వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విజయవాడలో "ఆకాశవాణి వాకథాన్" కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించారు. ఆకాశవాణి కార్యాలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకాశవాణి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎస్. సోమేశ్వరరావు మాట్లాడుతూ, ఆకాశవాణి ప్రజా ప్రసార సేవల 90 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ, ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

======================